### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:149

# ప్రత్యక్షత (రెండవ భాగము)

### (Revelation Part - 2)

మత్తయి 16:13-20,..."అందుకు యేసు సీమోను-బర్యానా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈసంగతి బయలు పరచనే కాని నరులు నీకు బయలు పరచలేదు" (17వ వచనము).

"ప్రత్యక్షతను" గూర్చి దేవుని ప్రవక్త ఇంకా ఏమి చెప్పాడో విందాము,

ఒక నిజవిశ్వాసి ఆత్మ ద్వారా పొందే ప్రత్యక్షత యొక్క ప్రాధాన్యతను గూర్చి ఎన్నడూ నొక్కి చెప్పవలసిన పనిలేదు. బహుశ నీ గ్రహింపుకన్నా ప్రత్యక్షత ఎక్కువైనదని దాని భావము. ఇప్పుడు నేను ప్రకటన గ్రంధము గూర్చి, మిమ్మును గూర్చి మాట్లాడుట లేదు. నేను మొత్తము ప్రత్యక్షతను గూర్చి మాట్లాడుచున్నాను. అది సంఘమునకు అమోఘముగా ప్రాముఖ్యమైనది, మీకు గుర్తున్నదా, మత్తయి 16లో యేసు తన శిష్యులను ఈ ప్రశ్న అడిగాడు.

"మనుష్యకుమారుడెవడని ప్రజలు చెప్పుకొనుచున్నారు? వారన్నారు. కొందరు బాప్తిస్మమిచ్చు యోహానువని, కొదరు ఏలీయావని, కొందరు యిర్మీయావని, లేక ప్రవక్తలలో ఒకరని చెప్పుకొనుచున్నారనెను. ఆయన వారితో అన్నాడు, నన్ను గూర్చి మీరు ఏమనుకొనుచున్నారు? సీయోను, పేతురు "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువు", అని చెప్పెను. యేసు అతనితో, సీమోను బర్యానా నీవు ధన్యుడవు, రక్తమాంసములు దీనిని నీకు బయలుపర్చలేదు కాని పరలోకమందున్న నాతండ్రియే దీనిని నీకు బయలుపర్చెను. నేను నీతో చెప్పుచున్నాను. నీవు పేతురువు, మరియు ఈ బండమీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళ లోకద్వారములు దాని యెదుట నిలువజాలవు".

సంఘము పేతురు మీద కట్టబడియున్నదని రోమన్ కాథలిక్కు అంటారు. అది నిజముగా శరీరానుసారమైనది. ప్రభువును ఎరుగనని శాపములు పలికిన ఒక అస్థిరమైన మనిషిమీద దేవుడు ఎలా తన సంఘమును కట్టగలదు? (మత్తయి 26:69-75), పాపములో జన్మించిన ఏ మనిషి మీదను దేవుడు తన సంఘమును కట్టడు. అది అక్కడ ఏదో పడియుండి ఒక నిర్ణీత స్థలములో దేవునిచేత శీత భూమిలో తొలవబడిన రాయి కాదు. అది ప్రత్యక్షతైయున్నది. అది వ్రాయబడినట్టుగా దానిని చదవండి: "రక్తమాంసములు దీనిని నీకు బయలు పరచెను, మరియు ఈ బండ మీద (ప్రత్యక్షత) నా సంఘమును కట్టుదును": (మత్తయి 16:17), సంఘము ప్రత్యక్షత మీద "యోహెూవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు," మీద కట్టబడియున్నది.

సరియైన అర్పణను దేవునికి ఇచ్చుటకు ఏమి చేయవలెనో అని హేబెలు ఎలా ఎరిగియుండెను? (ఆది 4:3–8), విశ్వాసము ద్వారా అతడు రక్తమును గూర్చిన ప్రత్యక్షతను పొందెను. అలాటి ప్రత్యక్షత కయీను పొందలేదు (అతడు ఆజ్ఞను కలిగియున్నప్పటికీ) కాబట్టి అతడు సరియైన అర్పణను దేవునికి ఇవ్వలేకపోయెను. అదే దేవుని నుండి వచ్చిన ప్రత్యక్షతయే భేధమును తెచ్చినది, మరియు హేబేలుకు నిత్యజీవము నిచ్చినది. ఇప్పుడు నీవు ఒక పాస్టర్ చెప్పిన దానిని తీసుకొనవచ్చును, లేక వేదాంత విద్యను తీసుకొనవచ్చును, మరియు అది నీకు ఎంతో ప్రావీణ్యతతో భోధించబడినప్పటికి, యేసే క్రీస్తని, అది రక్తమే. నిన్ను కడుగుతుందని, దేవుడే నీ రక్షకుడని, దేవుడు నీకు బయలు పర్చుకొననంత వరకు, నీవు ఎన్నడూ నిత్య జీవమును కలిగియుండలేవు. అది ఆత్మ సంబంధమైన ప్రత్యక్షత దానిని చేసినది.

ఇప్పుడు నేను చెప్పినట్లుగా ఈ ప్రకటన గ్రంధము యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షతైయున్నది, మరియు ఆయన ఆఏడు యుగములలోని సంఘములలో ఏమి చేయుచున్నాడో చెప్పుచున్నది. అది ఒక ప్రత్యక్షతైయున్నది. కారణము వారికై వారు ఈరికార్డు చేయబడిన సత్యములను ఎరుగక యుండిరి. అంతకు మునుపు అది వారికి బయలు పరచబడియుండలేదు. మీరు గుర్తున్నదా, వారు అపొస్తలుల కార్యములో యేసునొద్దకు వచ్చి ఇలా ఆయనను అడిగారు, "ప్రభువా, ఈ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? ఆయన అన్నాడు, "కాలములను సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొని యున్నాడు, వాటిని తెలుసుకొనుట మీ పనికాదు", (అ?కా? 1:6–8), ఆమనుషులు ఇంకను ఆయన ఒక భూసంబంధమైన రాజ్యమును కలిగియుండునని తలంచుచున్నారు. కాని ఆయన కట్టబోవుచున్నది ఆత్మసంబంధమైన రాజ్యము. ఆయన కనీసము తనస్థానము కూడా దానిలో ఏమిటో చెప్పలేదు, కారణము తండ్రి ఆయనకు దానిని బయలుపర్చలేదు. కాని ఆయన మరణము మరియు పునరుద్ధానము తరువాత, ఈ నిర్ణీతమైన తన మధ్యవర్తిత్వపు పరిచర్య కాలములో, సంఘములో ఆయన మహిమ ఏమిటో, ఆయన సన్నిధి ఏమిచేయునో, తన్ను గూర్చిన ప్రత్యక్షతను ఇక్కడ యోహానుకు చూపగలుగుచున్నాడు.

ఈప్రత్యక్షతలో దయ్యము యొక్క అంతము ఏమైయున్నదో ఆయన మనకు చూపుచున్నాడు. ఆయన దయ్యమును ఏమిచేయునో, ఎలా దానిని అగ్నిగుండములో వేయునో ఆయనమనకు చెప్పుచున్నాడు. సాతానును వెంబడించిన దుష్టుల యొక్క అంతము ఏమిటో ఆయన బయలుపరుచుచునన్నాడు. మరియు సాతాను దానిని అసహ్యించుకొనును (ప్రకటన 20:7–15).

ఈ వర్తమానము యొక్క ప్రారంభములో నేను చెప్పిన దానిని మీరు గుర్తు చేసికొన్నట్లయితే, మనము చదువుచున్న ఈ పుస్తకము, (ఆయనను గూర్చిన యేసును గూర్చిన నిజమైన ప్రత్యక్షతై యున్నది. భవిష్యత్లోని యుగములలో ఆయన సంఘములో

ఏమిచేయుచున్నాడో తెలియజేయుచున్నది. తరువాత నేను ఉదహరించునట్లుగా, మనకు ప్రత్యక్షత ఇచ్చునది పరిశుద్ధాత్మ యొక్కపని, లేనిచో మనము దానిని పొందుటలో తప్పిపోతాము. (యోహాను 16:13), ఈరెండు తలంపులను కలిపితెస్తున్నపుడు, ఈగ్రంథము యధార్థమైనదిగా చేయుటకు, ఏదో సామాన్యమైన పఠనము చాలదని మనము చూడగలము. పరిశుద్ధాత్మ యొక్క చర్య దానిని తీసికొనబోవుచున్నది. దానిభావము, ఈగ్రంథము ఒక ప్రత్యేకమైన తరగతి ప్రజలకుతప్ప, మిగిలిన ఎవ్వరికీ బయలుపర్చబడదు. అది ఒకరి ప్రవచనాత్మకమైన అంతర్దష్టిని తీసుకొంటుంది. నీవు దేవుని యొద్దనుండి వినే సామర్థ్యమును అదికోరుచున్నది. అది సహజాతీతమైన సూచనను కోరుచున్నది. ఏదో ఒక విద్యార్థిగా ఒకవచనముతో ఒక వచనమును పోల్చుటకాదు. అది మంచిదే. కాని ఒక మర్మమును తెలుసుకొనుటకు, ఆత్మయొక్క ఉపదేశము కావలసియున్నది, లేనిచో అది ఎన్నడు తేటపడదు. దేవుని యొద్దనుండి వినుట మనకు ఎంతో అవసరమో, మనము వినుటకు తెలిసికొనుటకు, మనలను మనము విప్పుకొని, ఆత్మకు మనలను లోపరుచుకొనవలసియున్నది.

నేను మునుపే చెప్పినట్లుగా, ఈగ్రంథము (ప్రకటన గ్రంథము) లేఖనములన్నిటికీ ముగింపై యున్నది. అది తిన్నగా లేఖనముల యొక్క నియమముగా అంతములో ఉంచబడినది. దీనిని చదువువాడును, వినువాడును ధన్యుదని ఎందుకు చెప్పబడినదో నీకు తెలుసు. అది దేవుని ప్రత్యక్షతయైయున్నది, అది దయ్యాము మీద నీకు అధికారము ఇచ్చును. ఎవరైనా ఏదైనా కలిపినా లేక తీసివేసినా శాపగ్రస్తులగుదురని నీకు తెలుసు. అది అలాగై ఉండవలసియున్నది, కారణము దేవుని పరిపూర్ణమైన ప్రత్యక్షతనుండి ఏదైనా తీసివేసి లేక కలిపిన, వారు శత్రువును ఎలా జయించగలరు? అది ఎంత సామాన్యముగా ఉన్నది. దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షతకు మించిన జయించుశక్తి ఇంకేదియులేదు.

మీరు చూశారా, ఈ ఉదయమున నేను నాప్రసంగములో చెప్పినట్లుగా, మనము ఎంతో భయపడుచునన్నాము, అట్లు ఒక సౌలూ మనకు బోధించాలని కోరుచున్నాము. ఏదో వేదాంతపాఠశాల నుండి వచ్చిన ఒక సౌలు, మనము తప్పక ఎలా దానిని మనమతములో చేయవలెనో, అతడు వచ్చిచెప్పాలని మనము కోరుచున్నాము. అది యోర్దానుకు అవతల ప్రక్క ఉన్నది. ఆవైపు, పరిశుద్ధాత్ముడు నడుపును, అక్కడ నీవు బురదకు బయటవున్నావు, అక్కడవారు ఏమి ఆలోచిస్తున్నారో నీవు లెక్కచెయ్యవు. అక్కడ నీవు చనిపోయియున్నావు, నీజీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడియున్నది, మరియు పరిశుద్ధాత్మతో ముద్రించబడియున్నది (కొలస్సీ 1:1-3). నీవు ఏదిలెక్కచేయవు. నీవు కానానులో జీవించుచున్నావు. నీవు మంచి మొక్కకన్న ఆహారమును తినగలవు. నీవు క్రీస్తుయేసులో నూతన సృష్టిగా మారావు (కొరింథీ 5:7). నీవు వాగ్దానభూమికి కట్టుబడియున్నావు.

మీరు ఎన్నడైనా గమనించారా. బైబిలులోని అన్ని గ్రంథములకంటే 2 గ్రంథములను

వాడు ఎక్కువగా అసహ్యించుకొనును. ఉదారము గల వేదపండితుల ద్వారా మరియు అబద్దపు శాస్త్రజ్ఞుల ద్వారా వాడు ఎల్లప్పుడు, ఆదికాండమును మరియు ప్రకటన గ్రంథముపై దాడి చేయుచున్నాడు. ఈరెండు గ్రంథములలో సాతాను యొక్క ప్రారంభము, వాడి క్రూరమైన విధానములు మరియు వారియొక్క నాశనమును మనము కనుగొంటాము (ఆదికాండము 3:1-7, 14-15 వచనములు). అందుకే వాడు వాటిని దాడిచేయును. బహిర్గతము చేయబడుటనువాడు అసహ్యించుకొనును. మరియు ఆరెండు గ్రంథములలో వాడు ఏమైయున్నారో ఖచ్చితముగా బహిర్గతము చేయబడినది. యేసు సాతాను గూర్చి అన్నాడు, "నాలో వాడికి ఏమియు భాగములేదు, వాడితో నాకేమియు భాగములేదు". దయ్యము దానిని భిన్నముగా ఋజువు చేయుటకు ప్రయత్నించును, కాని వాడు ఋజువు చెయ్యలేదు, వాడు చేయగలిగినదల్లా వాక్యములో నీకున్న నమ్మకమును వాడు పాడుచేస్తాడు. కాని సంఘము సైతానును నమ్మకుండా, వాక్యము యొక్క ఆత్మప్రత్యక్షతను నమ్మినట్లయితే, పాతళలోక ద్వారములు ఆమె ముందు నిలువజాలవు.

నాసొంత పరిచర్య నిమిత్తము ఒక మాటను నన్ను ఇక్కడ ఉంచనివ్వండి, మీరు ఏమీ అనుకోకపోతే, మీ అందరకు తెలుసు, నాజీవితములోనీ ఈవరము సహజాతీతమైనదని. అది ఒక వరమైయున్నది, దాని ద్వారా పరిశుద్ధాత్మ, మానవ హృదయములోని తలంపులను, వ్యాధులను, మరుగైన ఇతర సంగతులను వివేచించుచున్నది. వాటిని దేవుడు మాత్రమే ఎరిగియుండి తరువాత నాకు బయలుపర్చును. సాతాను బహిర్గతము చేయబడబోవు సమయములో, మీరు నాతో నిలబడి ప్రజలముఖములను చూడవలెనని కోరుచున్నాను. ఇప్పుడు నేను ప్రజల గురించి మాట్లాడుటలేదు. సాతాను పాపము ద్వారా, రోగము ద్వారా, భిన్నత్వము ద్వారా, ప్రజలను పట్టుకొనియున్నది. కాని మీరు తప్పకవారి ముఖములను చూడాలి. సాతానుకు తెలుసు, వాడు బహిర్గతము చేయబడబోవుచున్నాడని, అప్పుడు ప్రజల ముఖములతో అతి వింతైన మార్పులు సంభవించును. సాతాను భయపడును. వాడికి తెలుసు, ఇప్పుడు దేవుని ఆత్మ వాడి కార్యములును ప్రజలకు చెప్పబోవుచున్నాడని ఎరుగును, ఆకారణము చేతనే ఈ కూటములను వాడు ఎంతగానో అసహ్యించుకొంటాడు. వారి పేర్లు పిలవబడి మరియు వ్యాధులు బయలుపర్చబడినపుడు, సాతాను దానిని అసహ్యించుకొంటాడు. ఇప్పుడు అది ఏమైయున్నది. అది మనస్సు చదువుట కాదు, మనస్తత్వశాస్త్రముకాదు, లేక అది భూతవైద్యము కాదు. అది పరిశుద్ధాత్మ ద్వారా ప్రత్యక్షతైయున్నది. ఆవిధముగా మాత్రమే నేను దానిని ఎరుగగలను. బహుశ, శరీరసంబంధమైన మనస్సు దానిని ఏమిని పిలిచినా, అది పరిశుద్ధాత్మయైయున్నది.

సంఘములో యేసుక్రీస్తు ప్రత్యక్షత అనే గ్రంథమును సాతాను ఎందుకు అసహ్యించుకొంటుందో మరొక కారణాన్ని మీకు నన్ను చూపనివ్వండి. యేసుక్రీస్తు నిన్న, నేడు, మరియు నిరంతరము ఏకరీతిగాయున్నాడని, ఆయన మారనివాడు అనివాడికి తెలుసు.

తొంభైశాతము వేదాంతపండితులకు తెలిసినదానికంటే ఎక్కువవాడికి తెలుసు. దేవుడు తన స్వభావములో మార్పులేనివాడనియు, మరియు ఆయన మార్గములలో కూడా ఆయన మార్పులేనివాడనియు వాడికి తెలియును. అట్లు పెంతికొస్తునొద్ద దేవుని శక్తితోయున్న సంఘమే అసలైన సంఘమని, ఆనిజమైన సంఘమునే యేసు నాసంఘము అని చెప్పుచున్నాడనియు, (మారు 16వ అధ్యాయ క్రియారూపములో) మిగిలినదంతయూ అబద్ధమని సాతాను నిస్సందేహముగా ఎరిగియున్నాడు. (అ?కా?2:1-13). అది అట్లు వుండవలసియున్నది.

ఇప్పుడు దీనిని గుర్తుంచుకోండి. సంఘములో క్రీస్తు ఉండుట, అపోస్తులుల కార్యమునకు కొనసాగింపైయున్నది. కాని ప్రకటన గ్రంధము, ఆక్రీస్తు విరోధి ఆత్మ ఎట్లు సంఘములోనికి వచ్చి దానిని అపవిత్రపర్చుచున్నదో, దానిని ఏవిధముగా నులు వెచ్చగ, నామకార్థముగా, శక్తిహీనముగా చేయుచున్నదో మనకు చూపుచున్నది. అది సాతానును బహిర్గతముచేయుచూ, వాడి కార్యములను (దేవుని ప్రజలను నాశనము చేయుటకు త్వరపడుట, మరియు దేవుని వాక్యమును అగౌరవపరుచుట) వాడు అగ్నిగుండములో వేయబడు కాలము వరకు బయలుపర్చుచున్నది. దానితోవాడు పోరాడును. దానిని వాడు తట్టుకొనలేడు. వాడికి తెలుసు, ఒకవేళ ప్రజలు నిజమైన సంఘమును గూర్చి ప్రత్యక్షత కలిగియున్నట్లైతే ఆమె అతిగొప్పకార్యములను చేయును, ఎవ్వరూ జయించలేని సైన్యముగా ఆమె మారును. (యోహాను 14:12). వారు క్రైస్తవ సంఘము యొక్క చట్టములోని రెండు ఆత్మలను గూర్చిన ప్రత్యక్షతను పొందినట్లయితే మరియు దేవుని ఆత్మద్వారా వివేచించి, క్రీస్తువిరోధి ఆత్మను ఎదుర్కొన్నట్లయితే, ఆమె ముందు సాతానుడు శక్తిహీనముగా మారును. అరణ్యములో వాడిమీద శక్తిని కలిగియుండుటకు, వాడి ప్రతిప్రయత్నమును క్రీస్తు ప్రతిఘటించునట్లుగా, వాడు నిశ్చయముగా ఈదినమున ఓడింపబడును. అవును, సాతాను ప్రత్యక్షతను అసహ్యించుకొనును. కాని మనము దానిని ప్రేమిస్తాము. మన జీవితములోని నిజప్రత్యక్షత ద్వారా, పాతాళలోక ద్వారములు మనముందు నిలబడజాలవు. కాని మనమే వాటిని జయిస్తాము.

కాని తరువాత, ఈచివరిదినములలో రక్తములో కడుగబడిన వారిని బయటకు తెస్తానని దేవుడు చెప్పాడు. మరియు వారిని బయటకు తెస్తానని దేవుడు చెప్పాడు. మరియు వారు అక్కడ ఉండుటకు ముందు నిర్ణయించబడినవారు. వారు అక్కడ ఉండవలసియున్నది. దేవుడు ఆరీతిగా చెప్పాడు. అది బయలుపర్చబడుతుంది... మలాకి పునరుద్ధరించుట, ఈచివరి దినములలో చెప్పాడో, నేను అదే గురుతైయున్నాను-తిరిగి పునరుద్ధరించుట, ఈ చివరి దినములలో ఆయన వాగ్దానము చేసిన ఈగొప్ప కార్యములను తెచ్చుట.

ఆయన ప్రత్యక్షతను తెచ్చును. ఆయన ఏమిచేస్తాడు. మలాకీ 4 ప్రకారము తండ్రుల విశ్వాసమును తిరిగి పిల్లకు తెచ్చును చూశారా? అది నిజము అదే కార్యములను తెచ్చుట, అదే అగ్నిస్తంభమును దృశ్యములోనికి తెచ్చుట, అవేగురుతులు, అవే అద్భుతములు, అదేయేసు, ఆయన ఒకే రీతిగా వున్నాడని చెప్పుట, ఆయన ఒకేరీతిగా యున్నాడని

భోదించుట, ఆయన నిన్న, నేడు, నిరంతము ఏకరీతిగాయున్నాడని ఋజువుచేయుట.

"నేను తిరిగి పునరుద్ధరిస్తాను", అని ప్రభువు చెప్పియున్నాడు, "ఆ సంవత్సరము లన్నియూ...." (యోవేలు 2:25-27), ఏమిటి? "అద్భుతములన్నిటిని మరియు సూచక క్రియలన్నిటినీవారు మర్చిపోయారు. నేను తిన్నగా వాటిని తిరిగి అసలైన చెట్టుకు తెస్తాను. మరియు దానిని నేను పునరుద్ధరిస్తాను". అని ప్రభువు చెప్పెను. ఆప్రవక్త ఋజువుచేయబడిన ప్రవక్త. ఆయన మాటలు నెరవేరవలసియున్నవి. ఆమెన్.

అన్నియుగములలో యుండినట్లుగా, పరిశుద్ధాత్మయే క్రీస్తుయొక్క దైవిక ప్రత్యక్షతను బయలుపర్చువాడైయున్నాడు. గుర్తుంచుకోండి.... అన్నియుగములలో? దేవుని వాక్యము ఎవరి యొద్దకు వచ్చింది? ప్రవక్త యొద్దకే. అది నిజము. అది నిజమేనా? మొదటగా ప్రవక్త ఋజువు చేయబడవలసియున్నది. అతడు ఒక ప్రవక్తయై యున్నాడని చెప్పినందువలన, అతడు ఒక ప్రవక్తగా పుట్టినందువలన, అతుడ ఒక ప్రవక్తగా ఋజువుచేయబడినందువలన, సమస్తమును మీరప్పుడు ముందుకు వెళ్ళనివ్వండి. చూశారా? అది.. ప్రభువు యొక్క వాక్యము పరిశుద్ధాత్మ ద్వారానే వచ్చినది. బైబిలు చెప్పినది, "మనుషులు" పరిశుద్ధాత్మ వలన ప్రేరేపించబడినవారై దేవుని మూలముగా పలికిరి". (2 పేతురు 1:20-21),

దానియేలు 12:9-10 లో ఆయన అన్నాడు, "అంత్యదినములలో బుద్ధిమంతులు ఈసంగతులను గ్రహించెదరు"? అది వారికి ఇవ్వబడియున్నది.

వివేక మిచ్చు ఆత్మ సంఘములోనికి వచ్చి, పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షత ద్వారా, సంఘమును లోనికితెచ్చి, మనము ఏదినమున జీవించుచున్నామో బయలుపరచి, సంఘమునకు తెలియజేయును. (ఎఫెసీ 1:15-23), గబ్రియేలు దూత దానియేలుయొద్దకు వచ్చినట్లుగానే (ధానియేలు 10:12). ఈచివరి దినములలో పరిశు ద్ధాత్మ సంఘములోనికి వచ్చి, ఈ గొప్ప లోతైన రహస్యములను బయలుపర్చును. మీరు ఇప్పుడు దానిని గ్రహించగలరా?. (1).

బ్రదర్ బ్రైన్హాం ముందుకు కొనసాగుచున్నారు. నాకు గుర్తున్నది. 30 సం?ల క్రితము నేను ఇక్కడ నిలబడియున్నపుడు, ఇంకా మందిరము కట్టబడియుండలేదు, నేను ఒక మూలన ఒక గుదారము క్రింద కూడికను కలిగియునన్నాను, అది నామొదట కూటము. సువార్తను నేను అక్కడ బోధించుచున్నాను. ఇదే సువార్తను క్రీస్తు యొక్క వెదకి తియ్యబడని సంపదను గూర్చి బోధించుచున్నాను, ప్రభువైన యేసుక్రీస్తు నామములో నీటి బాప్తిస్మమును, ప్రతిమాట సత్యమని నమ్ముట, పరిశుద్ధాత్మ బాప్తిస్మము, దైవికస్వస్థత, దేవుని యొక్క శక్తి, ఇప్పుడు భోదించునట్టుగానే బోధించుచున్నాను. దానిలో ఒక అంగుళము కూడా నేను మారలేదు. దేవుడు దానిని మరిఎక్కువగా నాకు బయలుపర్చియున్నాడు, ఆయన దానిని నాకు బయలుపర్చినట్లుగా, నేను దానిని కేవలము ముందుకు తెచ్చుచున్నాను. ఆయన ఇచ్చిన దానినుండి ఏదియు తీసివేయలేదు. ఆయన

దానికి ఇంకా ఎక్కువ కలుపుచూ ఉన్నాడు. (2).

ఆయన తన వధువుకు వాగ్దానము చేసినట్లుగా, ఈమర్మమంతయూ బయలుపర్చబడియున్నది. ఈసత్యమర్మము యొక్క ప్రత్యక్షతకు వ్యతిరేఖముగా పాతాళము నిలబడియున్నది. కాని వధువు ఈ ప్రత్యక్షతపై నిలబడియున్నది. ఆది ఆమె యొక్క నిర్ణయము. సంఘమా, నీవు ఎందుకు ఆకలిగొనుచున్నావు? నీవు ఎందుకు దప్పిగొనుచున్నావు? అది నీతండ్రియైయున్నాడు, ఈదాచబడిన రహస్యమును నీకు బయలు పరుచుటకు ప్రయత్నించుచున్నాడు, కాని ఎన్నో వాటిని నీవు నీలోనుండి వెళ్ళిపోనిచ్చావు. నీఉద్యోగమును పోనిచ్చావు. నీభార్యకు పోనిచ్చావు, నీభర్తను పోనిచ్చావు, నీపిల్లలను పోనిచ్చావు, ఈలోకములోని చింతలను పోనిచ్చావు. పాక్టర్ని పోనిచ్చావు, నీనుండి ఎవరినో పోనిచ్చావు. నీహృదయాంతరంగములో నీవు ఆకలితో, దాహముతో ఉన్నావని నీవు ఎరిగియున్నపుడు, అది దేవుడై యున్నాడు, దానిని నీకు బయలు పరుచుటకు (ప్రత్యతను ప్రయత్నించుచున్నాడు. చివరిదినము ఇక్కడ వున్నది. (3).

***References:***


1. సంఘ కాలముల గ్రంధము, పేజి. 13, 16.
2. దత్తత, భాగం. 1. పేరా. 117-118. 2.
3. క్రీస్తే దేవుడు బయలు పరచిన మర్మము.